విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 07, ఆగస్టు 2025

తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదు

విశాలాంధ్ర - బనగానపల్లె: తప్పు చేస్తే శిక్ష తప్పదా అని నియోజవర్గ కేంద్రం బనగానపల్లెలో ప్రజలు చర్చించుకుంటున్నా. దీనికి ప్రధాన కారణం బనగానపల్లె నియోజవర్గంలో గల కొలిమిగుండ్ల లో జరిగిన సంఘటనే. గత నెల 30 తేదీ కొలిమిగుండ్ల పట్టణంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ జీర్ణోదరణ కుంభాభిషేకం దివ్య కళ్యాణ మహోత్సవ కార్యక్రమం జరుగుతుండగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డితో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఆలయంలో భక్తులతో రద్దీగా ఉండగా పోలీస్ శాఖ వారు తమపై అధికారుల ఆదేశాల మేరకు భక్తులను నాయకులను పరిమితి సంఖ్యలో ఆలయం లోపలికి అనుమతించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి బంధువును స్పెషల్ పార్టీ పోలీసులు భక్తుల రద్దీ దృష్ట్యా అనుమతి నిరాకరించారు. దీంతో మంత్రి బంధువు కానిస్టేబుల్ చెంప పై ఆవేశంతో చెయ్యి చేసుకోవడం జరిగింది. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తప్పు చేసినవారు ఎంతటి వారైనా చట్టం దృష్టిలో శిక్షించబడుతారని ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. దీంతో కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సంఘటన గురించి బనగానపల్లె పట్టణంలో ప్రజలు కూటమి ప్రభుత్వంలో టిడిపి నాయకులు, మంత్రి అనుచరులు బంధువులు అయినప్పటికీ తప్పు చేస్తే శిక్ష తప్పదా అని పెద్ద స్థాయిలో చర్చించుకుంటున్నారు. ప్రజలు చర్చించుకోవడానికి కారణం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కూటమి ప్రభుత్వంలో ఎంతటి వారైనా సరే తప్పు చేస్తే శిక్షస్తామని లేఖ విడుదల చేయడమే.

పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులు
కాంట్రాక్టర్ల ప్రయోజనాల కొరకే..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పోలవరం బనకచర్ల ప్రాజెక్టు కాంట్రాక్టర్ల ప్రయోజనాల కొరకే తప్ప ఇది రాయలసీమకు ఏమాత్రం లబ్ది చేకూరదని ఆలోచనా పరుల వేదిక నాయకులు, విశ్రాంత ఐపియస్ అధికారి ఎ.బి వెంకటేశ్వరరావు ఘాటుగా విమర్శించారు. రాయలసీమలో ప్రాజెక్టులు, నీటి లభ్యత క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుల స్థితిగతులను తెలుసుకోవడానికి మూడు రోజుల పర్యటనలో భాగంగా నిన్న మల్యాల, ముచ్చు మర్రి ఎత్తిపోతల పథకాలు, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యు లేటర్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, తెలుగుగంగ ప్రాజెక్టులను సందర్శించారు. బుధవారం నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బొజ్జా దశరథరామిరెడ్డి, సాగునీటి రంగ విశ్లేషకులు తుంగ లక్ష్మినారాయణ, రైతుసేవా అధ్యక్షులు అక్కినేని భవానీప్రసాద్, సామాజి కవేత్త జొన్నలగడ్డ రామారావు, సీపీఐ నాయకులు కె.రామాంజనేయులు, రైతు నాయకులు పాల్గొన్నారు. ఏపీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాయలసీమలోని ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలి ంచి ఒక అవగాహనకు వచ్చేందుకు ప్రాజెక్టుల సంద ర్శన చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు వీటిపై వాస్తవ పరిస్థితులను వివరిస్తామన్నారు. తాము పోలవరం, భానకచర్ల లిఫ్ట్ ఇరిగేషన్‌పై చర్చించడం జరిగిందని, ఈ ప్రాజెక్టు వల్ల రాయలసీమకు ఎటువంటి ఉపయోగం లేదని ఆయన పేర్కొన్నారు.

స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ఎక్కడ..?

విశాలాంధ్ర-డోన్ : మున్సిపల్, విద్యుత్, ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు అన్నారు. డోన్ పట్టణ, ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీద ప్రయాణించే ప్రజల ప్రాణాలతో ప్రభుత్వ అధికారులు చెలగాటమాడడం వారి మొద్దు నిద్రకి నిదర్శనమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, డోన్ పట్టణ కార్యదర్శి మోటరాముడు, మండల కార్యదర్శి బి.నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక డోన్ పట్టణంలోని శేగు థియేటర్ ఎదురుగా పైవంతెన క్రింద కరెంటు ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఏళ్లుగా పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను దుర్గంధాన్ని సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో వేలమంది ప్రయాణించే మార్గంలో వ్యర్థాలు పేరుకుపోయిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల వారి పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. పైవంతన కింద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం ఊహించని భారీ ప్రమాదానికి దారి తీస్తుందని, అక్కడ ఎవరన్నా ఆకతాయిలు చిత్తపైన నిప్పంటించడం ద్వారా పెను ప్రమాదం జరగవచ్చని అధికారుల నిర్లక్ష్యానికి ఎవరు మూల్యం చెల్లిస్తారో తెలపాలని ప్రశ్నించారు. మున్సిపల్ ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకునే అధికారులు సక్రమమైన రీతిలో వారి పనితీరు ఉండాలని అలాకాకుండా ప్రజలకి నష్టం కలిగించేలా ఉంటే ఉద్యోగం వదులుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డోన్ పట్టణ సహాయ కార్యదర్శులు ఎస్. కె.రామమోహన్, ఎం.పుల్లయ్య, కొండపేట శాఖ కార్యదర్శి రామ్మోహన్, సీనియర్ నాయకులు కోన రామకృష్ణ,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పృథ్వి కుమార్,ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు విజయుడు, నాయకులు మల్లెంపల్లె రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలమా.. వేసవి కాలమా..!

విశాలాంధ్ర - బనగానపల్లె: వర్షాకాలమా వేసవి కాలమా అని భానుడి ప్రతాపంతో అనుమానం కలగక మానదు. వర్షాకాలమైన ఆగస్టు నెలలో గత రెండు మూడు రోజుల నుంచి పగటిపూట వేసవి కాలాన్ని తలపిస్తున్నాయి. రాత్రి సమయంలో ఇంటిలో నిద్రిస్తున్న ప్రజలు తీవ్ర ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. ఆగస్ట్ నెల వర్షాకాలం కావడంతో వర్షాలు కురిసి వాతావరణం చల్లబడాలని బనగానపల్లె పట్టణ ప్రజలు భగవంతున్ని కోరుతున్నారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిత్యం జనాలతో రద్దీగా ఉండే జిఎం టాకీస్ నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు గల ప్రధాన రహదారిపై జనాల రాకపోకలు లేక నిర్మానుషంగా కనిపించింది.

మండలంలో భారీ వర్షం..

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామాలలో మోస్తారు నుండి భారీ వర్షం బుధవారం తెల్లవారుజామున కురిసింది. మూడు రోజుల నుండి ఆయా గ్రామాలలో మోస్తరు వర్షం కురుస్తున్నప్పటికీ భారీ వర్షాలు లేకపోవడంతో నేటికీ వంకలు వాగులు వెలవెల పోతున్నాయి. కనకాద్రి పల్లి, రాఘవ రాజు పల్లి, అంకిరెడ్డి పల్లి,బందార్లపల్లి, తుమ్మలపెంట, గోరుమానిపల్లి గ్రామాల పరిధిలో భారీ వర్షం పడడంతో ఆయా గ్రామాల పరిధిలోని వంకలు కొద్దిమేర ప్రవహించాయి. కనకాద్రి పల్లి గ్రామ పరిధిలోని ఊర చెరువులోకి వర్షం నీరు చేరడంతో కళకళలాడుతున్నది. ఆయా గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం ఉంది. మండలంలోని చాలా గ్రామాల పరిధిలో నేటికీ భూగర్భ జలాలు అడుగంటి త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. వ్యవసాయ బోరు బావులలో తగినంత నీరు లేకపోవడంతో నేటికీ ఆయా గ్రామాల పరిధిలోని రైతులు భారీ వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

విశాలాంధ్ర - మిడుతూరు : పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అంగన్వాడి సూపర్వైజర్ రేణుకా దేవి అన్నారు. బుధవారం ప్రపంచ తల్లి వారోత్సవాలు పురస్కరించుకొని మండల కేంద్రమైన మిడుతూరు అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలపై గర్భవతులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా, కొవ్వులు, పిండిపదార్థాలు ముర్రుపాలు తాగడం ద్వారా అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు ,బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అధిక రేట్లకు అమ్మితే చర్యలు

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలోని జువారి డీలర్ షాప్‌ను బుధవారం వ్యవసాయ అధికారిణి స్వాతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ బుక్కులు, ఫిజికల్ స్టాక్, బిల్ బుక్కులు అన్నింటిని తనిఖీ చేసి, అక్కడికి వచ్చిన రైతులు గుంతకందాల పెద్దమూర్తుజ, నజీర్ అహమ్మద్, వెలుగోడుకు చెందిన చక్రపాణి, హబీబ్, కమల్ భాష రైతులతో యూరియా ఎంఆర్‌పి రేటుకే ఇస్తున్నారా, బిల్లులు ఇస్తున్నారా లేదా.. అని తెలుసుకున్నారు. ఎక్కువ రేటు అడిగిన ఎడల మండల అగ్రికల్చర్ ఆఫీసర్‌కి వెంటనే తెలియజెస్తే అటువంటి డీలర్లకు వెంటనే లైసెన్సులు రద్దు చేస్తామని రైతులకు, డీలర్లకు తెలియజేశారు.

ఏపీ ఆశా వర్కర్ల రాష్ట్ర మహాసభలకు తరలిరండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : కడప పట్టణంలో ఈనెల 30,31 వ తేదీన జరిగే ఏపీ ఆశ వర్కర్ల యూనియన్ 3వ రాష్ట్ర మహాసభలకు తరలిరావాలని ఏఐటీయూసీ మండల కన్వీనర్ వడ్డే మహేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కార్యాలయం నందు ఆశ వర్కర్లతో కలిసి ఆయన మహాసభలకు సంబంధించిన కరపత్రికలను విడుదల చేశారు. ఆశ వర్కర్ల నాయకురాలు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ- బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన పవులూరి సుబ్బారావు ధర్మపత్ని లక్ష్మీ నవీన వారి కుటుంబ సభ్యులు చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు రూ.25వేల చందాను డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షంలో బుధవారం ఆలయ అర్చకులకు అందజేశారు.

గత పాలకుల నిర్లక్ష్యం
రైతన్నలకు శాపం

అనతి కాలంలోనే కుంగిన రాతికట్ట నిర్మాణం
కమిషన్‌ల కక్కుర్తితో నాసిరకం పనులు

విశాలాంధ్ర-పాణ్యం : గత పాలకులు అధికారులు అవినీతి కమిషన్లకు కక్కుర్తి విరసి రాయలసీమ రైతాంగానికి తీరని శాపంగా గోరకల్లు రిజర్వాయర్ నిర్మాణం చేపట్టణం జరిగిందని సాగునీటి విశ్లేషకులు తుంగ లక్ష్మీనారాయణ, విశ్రాంత మాజీ డీజీపీ అధికారి, ఆలోచనపరుల వేదిక నాయకులు ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని గోరుకల్లు రిజర్వాయర్ కుంగిన రాతి కట్ట నిర్మాణాన్ని బుధవారం సాగునీటి రంగ విశ్లేషకులు తుంగ లక్ష్మీనారాయణ, విశ్రాంత ఐపీఎస్ మాజీ డిజిపి ఏబీ వెంకటేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, నంద్యాల సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సిపిఐ సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జదశరథ రామిరెడ్డిలతో కలిసి పరిశీలించారు. గోరుకల్లు రిజర్వాయర్ క్షుణ్ణంగా పరిశీలించి, కుంగిన రాతికట్ట నిర్మాణ పనులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా గోరకల్లు రిజర్వాయర్ను నిర్మించి 12.5 టీఎంసీల పూర్తి సామర్థ్యంతో నీటిని నిల్వ ఉంచి లక్షలాది ఎకరాలకు సాగు,త్రాగునీరు అందించి రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం ప్రధాన లక్ష్యం అన్నారు. అయితే గత పాలకులు, అధికారులు అంతులేని నిర్లక్ష్యంతో నిర్మాణ పనులలో భారీగా అవినీతి చోటు చేసుకుందన్నారు. నాసిరకం నిర్మాణంలో భాగంలోనే రాతికట్ట నిర్మాణం కుంగిపోవడమే అందుకు నిదర్శనమన్నారు. 12.5 టీఎంసీలు నీటి నిల్వ ఉంచాల్సిన రిజర్వాయర్‌లో 8టీఎంసీల నీటిని నిల్వ ఉంచుకొనే దౌర్భాగ్యానికి గత ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గోరుకల్లో రిజర్వాయర్ పనులకు 53 కోట్ల రూపాయల నిధులు వెచ్చిచ్చిందని, కానీ త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసి,పూర్తి నీటి నిల్వ సామర్థ్యాన్ని తీసుకువచ్చి రాయలసీమ రైతన్నల ఆశలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ అధ్యక్షులు భవాని ప్రసాద్, సామాజికవేత్త రామారావు,చక్రవర్తి రైతు సంఘం నాయకులు సోమన్న, ఎస్ ఆర్‌బిసి పరి రక్షణ నాయకులు మురళీధర్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,సమితి కార్యవర్గ సభ్యులు,రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగ ఆరోపణలపై ఫిర్యాదులు రావడంతో స్పందించిన ఉన్నతాధికారులు ప్రత్యేక కమిటీ నియమించారు. నిధుల దుర్వినియోగంపై పంచాయతీ కార్యదర్శిపై సంబంధిత ఉన్నతాధికారులు ఇటీవలే సస్పెన్షన్ వేటు వేశారు. బుధవారం స్థానిక సర్పంచ్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసి చెక్ పవర్‌ను రద్దు చేసి ఎంపీడీవో భాగ్యలక్ష్మికి చెక్ పవర్ అప్పగించినట్లు డీపీవో లలితా భాయ్ తెలిపారు. పంచాయతీ నిధుల అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు జిల్లా కలెక్టర్ ఒక ప్రత్యేక కమిటీని నియమించారన్నారు. నిధుల దుర్వినియోగంపై క్షుణ్ణంగా పరిశీలన జరపడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. కమిటీలో డీపీవోతో పాటు జిల్లా ఆడిటర్ ,సీనియర్ ఆడిటర్లు కె.మహేశ్వరెడ్డి, రాఘవేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి అశ్విన్ కుమార్, డిపిఓ కార్యాలయ సిబ్బంది సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఇందులో భాగంగా గత నాలుగు సంవత్సరాలకు సంబంధించిన రికార్డులన్నింటినీ పరిశీలించను న్నామని, ముఖ్యంగా క్యాష్ బుక్‌లు, బిల్లులు, వోచర్లు, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు, 15వ ఆర్థిక సంఘం, ఇతర నిధుల ఖర్చు వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని, అలాగే ఫిర్యాదులో పేర్కొన్న అంశాలతో పాటు రికార్డుల్లో కనిపించే అనుమానాస్పద లావాదేవీలపైనా దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రికార్డుల పరిశీలన ప్రారంభమైందని, విచారణ పూర్తికాగానే కమిటీ నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తుందని, కలెక్టర్ ద్వారా ఈ నివేదికను పంచాయతీరాజ్ కమిషనర్‌కు అందుతుందని ఆమె తెలిపారు. నిధుల దుర్వినియోగం నిజమని తేలితే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని ఆమె స్పష్టం చేశారు.

వసతి గృహంలో మరుగుదొడ్లను ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం ఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న బీసీ సంక్షేమ బాలికల వసతి గృహంలో సిఎస్ఆర్ నిధులు రూ.13 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన ఆరు మరుగుదొడ్లను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ప్రారంభించారు. బుధవారం పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో దాదాపు 250మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. సదరు వసతి గృహంలో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేనందున ఇబ్బంది పడుతున్న విషయం కలెక్టర్ దృష్టికి వచ్చింది. ఇందుకు సంబంధించి సిఎస్ఆర్‌లో భాగంగా వసతి గృహంలో అదనంగా మరుగుదొడ్లను నిర్మించాలని రాయలసీమ ఎక్స్ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ వారికి కలెక్టరు సూచించారు. ఈ మేరకు నూతనంగా నిర్మించిన ఆరు మరుగుదొడ్ల బ్లాక్‌లను కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య, రాయలసీమ ఎక్స్ప్రెస్ ప్రాజెక్ట్ హెడ్ మదన్మోహన్ వంగర, వసతి గృహ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం..

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండల కేంద్రమైన ఉయ్యాలవాడలోని నాలుగవ అంగన్వాడి సెంటర్లో బుధవారం నాడు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ తేజస్విని సూపర్వైజర్ ప్రభాకరమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాపీనా వాటి వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ముర్రుపాలు తాపడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వారన్నారు. గర్భవతులు, బాలింతలు పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం కాదు.. కోతల ప్రభుత్వం

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వం కాదని ప్రతి సంక్షేమ పథకాలలో కోత విధిస్తూ కోతల ప్రభుత్వంల మారిందని ఇంటింటికి వెళ్లిన సందర్భంగా ప్రజలు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని నందికొట్కూరు వైసీపీ సమన్వయకర్త డాక్టర్ దార సుధీర్ అన్నారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలో హౌసింగ్ బోర్డ్, విద్యానగర్ కాలనీలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ" ఇంటింటికి వంచన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ సుధీర్ పాల్గొని ఇంటింటికి వెళ్లి మహిళలతో మాట్లాడారు.ఎవరిని అడిగినా కూడా సంక్షేమ పథకాలు సరిగ్గా అమలు కావడం లేదని,ప్రతి పథకాలలో కోతలు పెడుతున్నారని ప్రజలు వాపోతున్నారని అన్నారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ అహ్మద్, కోకిల రమణారెడ్డి,వారు ఇంచార్జులు రమణారెడ్డి, సతీష్ రెడ్డి,కౌన్సిలర్ నాయబ్,ఎస్సీ సెల్ ప్రిసిడింట్ మార్కెట్‌రాజు,రైతువిభాగం తాలుకా ప్రసిడెంట్ మల్లికార్జున రెడ్డి,మాదురిగౌడ్,షరీఫ్, ఉపేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అడవి బిడ్డలకు అండగా ఉంటాం..

చెంచుల భూములపై విచారణ చేపట్టిన అధికారులు
నిజమైన వారసులను గుర్తించి న్యాయం చేస్తాం

విశాలాంధ్ర - పాణ్యం : మండల పరిధిలోని పిన్నాపురం గ్రామ సమీపంలో అడవి బిడ్డల భూముల్లో కొంతమంది అక్రమార్కులు ఆన్లైన్లో భూములను నమోదు చేసుకోవడంతో మాకు న్యాయం చేయాలని శ్రీశైలం గిరిజన అభివృద్ధి సంస్థ పీవోను గిరిజనులు కలవడంతో వారి ఆదేశాల మేరకు ఐటిడిఏ ఏపీవో నాగార్జున, స్థానిక తహసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ రాము,మండలసర్వేయర్ నాగరాజు బుధవారం గిరిజన భూములపై విచారణ చేపట్టారు. పిన్నాపురం గ్రామ సమీపంలోని 283/1 సర్వే నెంబర్‌లో జయంపు హనుమంతు పేరున 4.32 ఎకరాలు, 284/1లో 5.20 ఎకరాలు రెవెన్యూ రికార్డులో ఉంది. అయితే హనుమంతు మృతిచెందడంతో ఈ భూములను వారి అక్క వారసులు కొన్ని సంవత్సరాలుగా అనుభవంలో ఉంటున్నారు. కానీ ఆ భూములలో గ్రీన్కో సోలార్ కంపెనీ రావడంతో ఆ భూములకు డిమాండ్ పెరగడంతో, మూడేళ్ల క్రితం కొందరు అక్రమార్కులు రెవెన్యూ అధికారుల అండదండలతో ఆన్లైన్ నమోదు చేసుకుని డబ్బులు కాజెయాలని పన్నాగం పన్నారు. ఆ భూములలో గ్రీన్కో సోలార్ పనులు చేపట్టడంతో గిరిజనులు గుడిసెలు వేసుకొని పనులను అడ్డుకొని మాకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులను ఐటిడిఏ అధికారులను ఆశ్రయించడం జరిగింది. నిజమైన జయంపు హనుమంతు అక్క వారసులము మేము ఎనిమిది మంది ఉన్నామని జయంపు మద్దయ్య ఐటిడిఏ అధికారులు,రెవెన్యూ అధికారులకు విన్నవించడం జరిగింది. ఆ భూములపై మాకు పూర్తి అధికారం ఉందని,మాకు న్యాయం చేసి గ్రీన్‌కో సోలార్ నుండి నష్టపరిహారం అందించి ఐటిడిఏ గిరిజన అభివృద్ధి సంస్థ అండగా ఉండాలని అడవిబిడ్డలు వారిని వేడుకున్నారు.జయంపు హనుమంతు అక్క నిజమైన వారసులను గుర్తించి,వారికి న్యాయం చేస్తామని ఐటిడిఏ ఏపీవో నాగార్జున వారికి హామీ ఇచ్చారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించండి

విశాలాంధ్ర - మిడుతూరు : రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులను వాడాలని, తద్వారా తక్కువ పెట్టుబడితో వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవచ్చు అని అన్నారు. ఏవో పీరు నాయక్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని వీపనగండ్ల, నాగలూటి గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ సస్యరక్షణలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు పాటించాలని చెప్పారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద అమౌంట్ జమ కాని రైతులు ఆర్.బి.కె కేంద్రాలలో గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అశోక్ మల్లికార్జున రెడ్డి , ఆర్‌బికే సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : సీఎం సహాయ నిధి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం 20 మంది బాధిత కుటుంబాలకు రూ.9లక్షల50వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పంపిణీ చేశారు. సీఎం సహాయ నిధి పేదల పాలిట వరమని ఎమ్మెల్యే కొనియాడారు. కాగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకి, సీఎం నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్ధి సత్యం, మాజీ కౌన్సిలర్ సలాం ఉన్నారు.

నంద్యాల వాసికి పీహెచ్‌డీ ప్రధానం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల ఫరూక్ నగర వాస్తులైన ఎన్ఎండీ జుబేర్ భాషాకు తిరుచిన పల్లిలోని భారతి దాసన్ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ డిగ్రీని బుధవారం ప్రధానం చేసింది. "ఏ ఫ్రేమ్వర్క్ ఫర్ డిమాండ్ బేస్డ్ వేరియేషన్ మేనేజ్మెంట్ ఇన్ రియూస బిలిటీ ఇంజనీరింగ్ ఆఫ్ డొమైన్ స్పెసిఫిక్ సాఫ్ట్వేర్ కాంపోనెంట్స్" అనే అంశంపై ఈయన పరిశోధనలు చేసారు. డాక్టర్ గోపీనాథ్ గణపతి, సీనియర్ ప్రొఫెసర్ స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, భారతీదాసన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈయన చేసిన పరిశోధనలు చేశారు. ఈయన ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో గత 19ఏళ్లుగా అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. డాక్టర్ ఎన్ఎండీ జుబేర్ భాషాకు సహచరులు, మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

జాతీయ రహదారి పీడీపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు : జాతీయ రహదారి పీడీపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు, రాయలసీమ మాల మహానాడు అంకన్న జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే రోడ్డు అందరు పాస్ బ్రిడ్జిని పరిశీలిస్తూ వారు మాట్లాడుతూ నేషనల్ హైవే 340సీలో కర్నూల్ నుండి ఆత్మకూరు వరకు వేస్తున్న రోడ్డుకు పిడి పర్యవేక్షణ లేనందున అక్కడక్కడ నిర్మిస్తున్న బ్రిడ్జిలు ఎత్తు తక్కువ ఉండడం వల్ల వాహనాలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉందన్నారు. పిడిపై చర్యలు తీసుకోకపోతే ఈ విషయాలపై లోకాయుక్త కోర్టుకు వేసి తాడోపేడో తేల్చుకుంటామని ఆయన హెచ్చరించారు. జనసేన పార్టీ నాయకులు సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్షాలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో దివ్యాంగులకు అవకాశం కల్పించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు దివ్యాంగులకు పోటీ చేసే అవకాశం కల్పించాలని జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు సంజీవ కుమార్ ఆదరణ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియదాసు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని అతిథి గృహం ఆవరణలో వికలాంగుల ఆదరణ సేవా సమిత్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులు 20లక్షల పైగా ఉన్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కేవలం ఓటుకోసమే మమ్మల్ని ఉపయోగించుకుంటు న్నారనారు. మాకు రాజకీయ పరంగా ఎటువంటి అవకాశాలు ఇవ్వడం లేదని అందువల్ల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు సర్పంచ్‌లుగా, వార్డ్ మెంబర్స్‌గా, కౌన్సిలర్‌లుగా అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా దివ్యాంగులకు కూడ మానవత్వంతో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ దివ్యాంగుల టౌన్ అధ్యక్షులు రాజ, ఆళ్లగడ్డ దివ్యాంగుల మండలం అధ్యక్షులు యోహాన్, మందలూరు గ్రామ అధ్యక్షులు ఎల్లప్పా, ఓబులేసు, రుద్రవరం మండల అధ్యక్షులు అబ్దుల్, లింగారెడ్డి, మస్తాన్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 07, ఆగస్టు 2025

సాగులో ఉన్న మా భూములను మాకు తెలియకుండానే..

రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు

విశాలాంధ్ర - ఆలూరు : ఆలూరు, చిప్పగిరి మండలాల్లో సోలార్ కంపెనీలు అడ్డదిడ్డంగా రైతుల భూములను రిజిస్టర్ చేసుకుంటున్నాయని మొలగవల్లికి చెందిన రైతులు నాగప్ప, నరసింహులు, లక్ష్మిదేవి, ఈరన్నలు ఆరోపించారు. హత్తి బెలగల్ రెవెన్యూ పరిధిలో సాగులో ఉన్న తమ భూముల సర్వే నంబర్‌లపై ఎన్‌పీటీసీ సోలార్ కంపెనీ ఇతర వ్యక్తుల నుండి రిజిస్ట్రేషన్ చేయించుకుందని, దీంతో తమ పొలాలు ఆన్‌లైన్‌లో లేకుండా ఉన్నాయని, వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు విన్నవించారు. హత్తి బెళగల్ సర్వే నంబర్ 45ఏ, 46ఏలో రిజిస్ట్రేషన్‌తో సహా తాము సాగులో ఉండగా వేరొకవ్యక్తితో కొన్నట్లు ఎన్‌పీటీసీ సోలార్ కంపెనీ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నాం "న్నారు. ఎలాంటి సర్వే రిపోర్ట్ లేకుండా ఆన్‌లైన్‌లో భూమి ఉంటే రిజిష్టర్‌కు వెళ్తున్నారని ఆలూరు, చిప్పగిరి మండ లాల్లో చాలా భూములు తప్పుల తడకగా నమోదు అయ్యా యని తెలిపారు. తాము సాగులో ఉన్న భూములను తమ పేర్లు మీద ఆన్ లైన్‌లో నమోదు చేసి, సర్వే చేయించకుండా అడ్డదిడ్డంగా భూములను కొనుగోలు చేస్తున్న సోలార్ కంపెనీలపై చర్యలు తీసుకొని, వారిపై కేసులు నమోదు చేయాలని వారు తహశీల్దార్‌ను కోరారు. న్యాయం చేయకకపోతే ఆత్మహత్య చేసుకుంటామన్నారు.

సీపీఐ 24వ జిల్లా మహా సభలను జయప్రదం చేయండి : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఈ నెల 9, 10, 11 తేదీల్లో కర్నూల్ నగరంలో జరిగే సీపీఐ కర్నూలు జిల్లా 24వ మహాసభలు జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. బుధవారం సీఆర్ భవన్ నందు సీపీఐ నగర కార్యవర్గ సభ్యుల, శాఖా కార్యదర్శుల, ప్రజాసంఘాల నాయకుల సమావేశంకు నగర సహాయ కార్యదర్శి జి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పి.రామ చంద్రయ్య మాట్లాడుతూ పార్టీ వందేళ్ళ చరిత్రలో అనేక కుట్ర కేసులను నిర్బంధాలను ఎదుర్కొని భూమికోసం భుక్తి కోసం మాతృదేశ విముక్తి కోసం అనేక పోరాటాలు అనేక త్యాగాలు చేసిం దన్నారు. తెలంగాణలో రజాకార్లు భూస్వాముల స్వాధీనం లక్షల ఎకరాల భూమిని సాయుధ పోరాటం ద్వారా సాధించి పేద ప్రజలకు పంపిణీ చేసిందని, నేడు దేశంలో పేదలు, దళితులు, హరిజన గిరిజన మైనార్టీ, రైతులు, రైతుకూలీల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసి చట్టాలు సాధించిన చరిత్ర సీపీఐ ఉందని, అలాంటి పార్టీ జిల్లా 24 మహాసభలు ఒకప్పటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని కర్నూలు నగరంలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో జనాలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ జిల్లా నుండి అనేకమంది రాజకీయ నాయకులను అందించిన ముఖ్యమంత్రిలు ఉమ్మడి జిల్లా నుండి ప్రధానమంత్రి, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులను అందించినప్పటికీ అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులకు కర్నూలు జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు, మూతబడిన పరిశ్రమలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి చెందాలంటే జిల్లాలో పెండింగ్లో ఉన్న వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడికాలువ ప్రాజెక్టల సాధన కోసం సమరశీల పోరాటాల కొనసాగించడానికి సీపీఐ కర్నూలు జిల్లా 24 మహాసభలు చర్చా వేదిక కానున్నాయన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం, నగర కార్యదర్శి పి.రామ కృష్ణా రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు భీమ లింగప్ప, మనోహర్ మాణిక్యం, నగర సహాయ కార్యదర్శిలు సి.మహేష్, డి.శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు నాగ రాజు, నల్లన్న, వెంకటేశ, కుమారు, అన్వర్, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి, నగర కార్యదర్శి భారతి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీషన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు సోమన్న, షాబీర్ బాష, నగర అధ్యక్ష, కార్య దర్శులు అభిషేక్, అశోక్ నగరనాయకులు కుమారు, రామచంద్రుడు, రేణుకమ్మ విజయ సులోచన, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డోన్ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని గుడిపాడు గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆర్ భాస్కర్ రెడ్డి సోదరుడు ఆర్.మాధవరెడ్డి ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న డోన్ ఎమ్మెల్యే మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి టీడీపీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, రానున్న రోజుల్లో టీడీపీ కార్యకర్తలకు మంచి రోజులు వస్తాయని గుర్తు చేశారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ జులకల్ ఎల్ సుధాకర్ రెడ్డి, గుడిపాడు ఆర్.చంద్రారెడ్డి, గూడూరు నగర పంచాయతీ మాజీ కౌన్సిలర్, కర్నూలు పార్లమెంటు తెలుగు యువత చరణ్ కుమార్ టిడిపి నేతలు తదితరులు ఉన్నారు.

సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆలూరు: సీపీఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న, నాగరాజులు పిలుపునిచ్చారు. బుధవారం హాలహర్వీ మండల కేంద్రంలో ప్రచార కార్యక్రమం చేశారు. జిల్లా మహాసభలను జయప్రదం చేయాలంటూ హమాలీ సంఘం నాయకులు ప్రచారం చేశారు. ఈ ఆగష్టు 9, 10, 11వ తేదీల్లో కర్నూలు నగరంలో జరుగు జిల్లా 24వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. సీపీఐ ఆవిర్భవించినప్పటి అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు నాగరాజు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివప్ప, వీరేశ్, అంజి, నల్లరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోడుమూరు : ఈ నెల 9, 10, 11వ తేదీల్లో కర్నూలు నగరంలో జరిగే సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోడుమూరు సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద మండల సమితి ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో జరిగే జిల్లా 24వ మహాసభల వాల్ పోస్టర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు మాధవస్వామి, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మద్దూరు రాముడు, హమాలి సంఘం నాయకులు విశ్వనాథ్, వెంకటేష్, శివుడు, శంకర్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

గుడికల్ గ్రామంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: మండల పరిధిలోని గుడికల్ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా కేవీకే శాస్త్రవేత్త రాఘవేంద్ర, మండల వ్యవసాయ అధికారి శివశంకర్, వెటర్నరీ డిపార్ట్‌మెంట్ వారు బుధవారం కేవీకే శాస్త్రవేత్త సలహాలు సూచనలు చేస్తూ, ప్రత్తి పంటలో ప్రస్తుతం పచ్చ దోమ, పెనుబంక, తామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది రసం పీల్చే పురుగులైన పేను బంక, తేనెవంటి జిగురు పదార్థం విసర్జించటం వలన నల్ల మసి తెగులు వ్యాపించి కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కలు ఎదుగుదల లోపించి, పూత కాండం మీద ప్రభావం చూపుతుందన్నారు.

పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో పారిశుధ్యం మెరుగుపడుతుంది, ఇక అనధికార నిర్మాణాలు, ఆక్రమణలపై కొరడా ఝులిపించాలి, పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు నిర్లక్ష్యం వీడి క్షేత్రస్థాయిలో పర్యటించాలి' అంటూ నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. పద్ధతి మార్చుకోకపోతే, ఆశించిన స్థాయిలో ఫలితాలు లేకపోతే వివరణలు తీసుకునే పద్ధతి ఇక ఉండబోదని, కఠిన చర్యలు తీసుకోక తప్పదని కమిషనర్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మునుపటిలా పనిచేస్తామంటే కుదరదు, కచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూనే ఉండాలని తేల్చి చెప్పారు. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను ఉపేక్షించొద్దని, వాటిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగించే ఆక్రమణలను తొలగించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. భవన నిర్మాణ వ్యర్థాల సేకరణకు నూతనంగా తీసుకొచ్చిన విధానాన్ని ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, సీ, డీ వ్యర్థాల సేకరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక నెంబర్లు 08518-221847 లేదా 1-9100030250 ప్రచారం కల్పించాలని సూచించారు. అనధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకాన్ని యజమానులు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి భక్తుడికి సేవలందించాలి : డిప్యూటీ కమిషనర్

విశాలాంధ్ర - కౌతాళం: రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన ఉరుకుంద శ్రీలక్ష్మి నరసింహ (ఈరన్న) స్వామి పుణ్య క్షేత్రంలో ప్రతి భక్తుడికి సేవలందించే విధంగా ఉరుకుంద క్షేత్రంలో కార్యక్రమాలు చేపట్టాలని డిప్యూటీ కమిషనర్ విజయ రాజు సంబంధిత అధికారులను ఆలయ సిబ్బందిని కోరారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాదాయ శాఖ ఎస్ ఈ సతీష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజనీర్ రవి కుమార్ రెడ్డి, సుబ్రహ్మణ్యం తో కలసి పరిసరాల్లో స్థలాలను పరిశీలించారు ప్రస్తుతం పుణ్యక్షేత్రానికి గతంలో కన్నా ఇప్పుడు పెరుగుతోందని వాటికి అనుగుణంగా భవిష్యత్తులో ఉపయోగపడేలా పనులను చేపట్టాలని సూచించారు. పుణ్య క్షేత్రానికి సమీపంలో కొండ ప్రాంతానికి ఆనుకుని 9 ఎకరాల భూమిలో జి ప్లస్ తో కూడిన వసతి గృహాలు, సామాన్య భక్తులకు అందుబాటులో ఉండే డార్మెటరీ హాల్ 30 గదుల సముదాయం పక్కన జి ప్లస్ తో కూడిన వసతి గృహాలు, నిత్య అన్నదానం సత్రం వెనుక భాగంలో రూ.2.30 కోట్లతో జీ ప్లస్ కూడిన అన్నదాన సత్రం, నిర్మాణానికి ఆ స్థలాన్ని పరిశీలించారు. మహిళల కోసం 24 నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని చర్చించడం జరిగింది. రాబోయే శ్రావణమాస ఉత్సవాలకు భక్తులకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి అహర్నిశలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు వెంకటేష్ సిబ్బంది పాల్గొన్నారు

తల్లి పాలను మించిన ఔషధం లేదు

విశాలాంధ్ర - ఆదోని : భూప్రపంచంలో తల్లిపాలను మించిన ఔషధం పిల్లలకు మరొకటి లేదని లాక్టేషన్ కన్సల్టెంట్ డాక్టర్ రఘునాథ్, ఐఏపీ జిల్లా సెక్రెటరీ డాక్టర్ రత్నాకర్ రెడ్డి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మాతా శిశు ఆసుపత్రిలో ఐఎంఏ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా తల్లిపాల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘునాథ్, డాక్టర్ రత్నాకర్ రెడ్డి, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ మాధవి లత, రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సైఫుల్ల, కార్యదర్శి మేఘనాథ్ రెడ్డిలు మాట్లాడారు. పిల్లలు పుట్టిన వెంటనే తల్లిపాలు తాగడంతోనే శిశువు ఆరోగ్యంగా, బలంగా ఉంటాడని, పుట్టినప్పటి నుండి రెండేళ్ల పాటు తప్పనిసరిగా తల్లులు తమ పిల్లలకు పాలు పట్టించాలని సూచించారు. తల్లిపాలు తాగడం వలన శిశు ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని, తల్లులు ఎవరి మాట వినకుండా తమ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తమ పాలే పట్టించాలని సూచించారు. అంతకుముందు తల్లులు పిల్లలకు ఎలా పాలు పట్టించాలి, శిశువును ఎలా ఎత్తుకోవాలన్న విషయాలపై ఏవీలో వీడియోల ద్వారా తెలియజేశారు. అనంతరం మాత శిశు ఆసుపత్రిలో గర్భిణీలకు పండ్లు బిస్కెట్లు వాటర్ బాటిల్లు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఐఎంఏ ఆదోని అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు తన్వి, కార్యదర్శి సౌమ్య, డాక్టర్లు మల్లికార్జున రెడ్డి, కిరణ్, రోటరీ క్లబ్ సభ్యులు భరత్ ష, కౌశిక్, వికాస్, సాబీర్, రాజేష్, హుస్సేన్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

మండల సహాయ కార్యదర్శిగా గిడ్డయ్య గౌడ్

విశాలాంధ్ర- పత్తికొండ : కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇ.గిడ్డయ్య గౌడ్‌ను సీపీఐ పత్తికొండ మండల సహాయ కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలిపారు. మంగళవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో పత్తికొండ, తుగ్గలి, మద్దికెర మండలాల సమావేశం సీపీఐ పత్తికొండ మండల కార్యదర్శి యు. కారుమంచి అధ్యక్షతన నిర్వహించారు. బి. గిడ్డయ్య మాట్లాడుతూ కొత్తపల్లికి చెందిన ఈ గిడ్డయ్య గౌడ్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుడిగా, కొత్తపల్లి శాఖ కార్యదర్శిగా పనిచేసి, ఇటీవల జరిగిన శాఖా మహాసభలలో శాఖ కార్యదర్శిగా రిలీవ్ కావడంతో మండల సహాయ కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

టీడీపీలో కష్టపడి పని చేసిన వారికే పదవులు

విశాలాంధ్ర - ఓర్వకల్లు : టీడీపీలో కష్టపడి పని చేసిన వారికే పదవులు వస్తాయని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. ఈ మేరకు నన్నూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు తలారి విజేయుడు కర్నూలు మార్కెట్ యార్డు డైరెక్టర్ నియమితులైన సందర్భంగా బుధవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి స్వగృహంలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వారికి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా తలారి విజేయుడు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి వీర విధేయుడు ఉంటూ గతంలో మండల తెలుగు యువత అధ్యక్షులుగా, పాణ్యం బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా పని చేశానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విశ్వేశ్వర రెడ్డి ఖజామియ్య షాంశుద్దీన్, మహ్మద్ షఫీ, సర్దార్ ఖాన్ సర్కార్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, కరీంఖాన్, శ్రీపతి బుజ్జప్ప, పట్టేల మోహన్, అయ్యన్న, నాగేశ్వరరావు, వార్డు సభ్యులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేర నియంత్రణకు పటిష్ట చర్యలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అసాంఘిక కార్యకలాపాలు అణచివేసే దిశగా చర్యలు చేపడుతున్న పోలీసులు జిల్లాలోని పోలీసులు, విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా జిల్లాలో రూపుమాపే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పాత నేరస్తులపై ప్రత్యేక దృష్టి సారించారు. బ్యాంకులు ఏటీఎం కేంద్రాల వద్ద పోలీసులు భద్రతను పటిష్టం చేశారు.

మధ్యవర్తిత్వంపై న్యాయవాదులతో సమీక్ష

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్: సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి బుధవారం కర్నూలు న్యాయ సేవ సదన్ నందు మధ్య వర్తిత్వంపై శిక్షణ పొందిన న్యాయవాదులతో మధ్యవర్తిత్వ కేసుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మధ్యవర్తిత్వం ద్వారా వీలైనంత ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేయాలరశ్రీనా న్యాయవాదులకు సూచించారు. ఈ మీడియేషన్ ప్రక్రియలో న్యాయవాదుల సహాయ, సహకారాలు ఉంటే కేసులు ఎక్కువగా పరిష్కారమవుతాయని తెలిపారు.

టీడీపీ కార్యకర్తలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని ముచ్చిగిరి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు బుధవారం 20 కుటుంబాలు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి సమక్షంలో మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన బోయ తాయప్ప, బోయ శివారెడ్డి, గోవిందు, రంగస్వామి, నాగరాజు, రామాంజని, గురురాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్నా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రావడానికి ఏదైనా చేయడానికి సిద్ధమైన నారా చంద్రబాబు నాయుడు పాలన నచ్చకపోవడంతో తాము కూటమి పార్టీని వీడి వైసీపీలో చేరుతున్నట్లు తెలిపారు.వైసీపీ బలోపేతానికి కృషి చేస్తామని, పార్టీ సిద్ధాంతాలకు కట్టబడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమంతు, వైసీపీ నాయకులు సురేష్ గౌడ్, నాగప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద నీటితో పొంగి, ప్రవహిస్తున్న వేదవతి నది

విశాలాంధ్ర-హొళగుంద: మార్ల మడకి సమీపంలో ప్రవహించే వేదావతి నది బుధవారం సాయంత్రం 6 గంటలకు వరద నీటితో పొంగి ప్రవహించింది. నదీ పైభాగం లోని అనంతపురం, గుంతకల్, బళ్ళారి, రాయదుర్గం ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి వంద్రు నీరు ప్రవహిస్తున్నాయి. మండలంలో భారీ వర్షం కురిసింది. నదిలో నీరు ప్రవహించడం వల్ల సాగునీటికి ఇబ్బంది లేకుండా పోయిందని నది తీర ప్రాంతాల రైతులు తెలిపారు. తీవ్రంగా కొడుతున్న ఎండకు నదిలో నీరు తగ్గుముఖం పట్టడంతో నది తీర ప్రాంతాల రైతులు పంటల దిగుబడి కోసం తీవ్ర ఇబ్బంది పడ్డారు. నదిలో భారీ స్థాయిలో నీరు ప్రవహించడం వల్ల రైతులు ఎంతో సంతోషించారు. వేదవతి నది నీటి ఆధారంపై కోగిల తోట, ముద్దట మాగి, మార్ల మడకి, నగర కన్వీ, హెబ్బాన్నూర్ ప్రాంతాల రైతులు సాగునీటి పంటలు పండిస్తున్నారు. సాగునీటి ఎత్తిపోతల పథకం ద్వారా వేదావతి నది నీటిని పొలాలకు మళ్లించుకుని పంటలు పండిస్తున్నామని రైతన్నలు తెలిపారు.

పీఎం సూర్య ఘర్ అమలుపై సమీక్షా

విశాలాంధ్ర - బళ్లారి చౌరస్తా : స్థానిక విద్యుత్ భవన్ సమావేశ మందిరం నందు బుధవారం జిల్లాలో పీఎం సూర్య ఘర్ అమలుపై ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ పి.ఆయుబ్ ఖాన్ సమీక్షా నిర్వహించారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూట్ ఆఫ్ ప్రగతిని మండల, సెక్షన్ వారీగా సమీక్షించారు. ఈ అద్భుతమైన పథకాన్ని వినియోగదారులు వినియోగించుకునే విధంగా ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సోలార్ వెండర్లకు సూచించారు. ప్రతి మండల అధికారి పట్టణ, అభివృద్ధి చెందే ఏరియాలో ఉండే అధికారులు కనీసము వంద సోలార్ యూనిట్లను, గ్రామీణ ప్రాంత అధికారులు కనీసం 20 సోలార్ యూనిట్లను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా నోడల్ ఆఫీసర్ ఎం.కృష్ణారెడ్డి, జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.ఉమాపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ పీ.ఓబులేష్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జే చిన్న రాఘవులు, టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.శేషాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ ఎం. మహేశ్వర్ రెడ్డి, ఆదోని, ఎమ్మిగనూరు ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎం.పురుషోత్తం, ఆర్.విశ్వశాంతి స్వరూప్, అకౌంట్స్ ఆఫీసర్, ఫైనాన్స్ బాలుడు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన ఎర్రజెండా

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని పెసలబండ గ్రామంలో ఎర్రజెండా రెపరెపలాడింది. బుధవారం గ్రామ శాఖ కార్యదర్శి గొల్ల రాఘవేంద్ర చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గంగన్న, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎల్లప్ప పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అజయ్ బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఉద్యమాలకు సిద్ధం చేస్తున్నామన్నారు. వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 9,11వరకు కర్నూలు నగరంలో జరుగు 24 జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లామహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు రామచంద్రయ్య పాల్గొని ప్రసంగిస్తున్నట్టు తెలిపారు.

- ఏళ్ల తరబడి జెండాను మోస్తున్నాం..
- డబ్బులిస్తే పదవులిస్తారా..
- చైర్మన్ పదవీ ఎంపికపై అసమ్మతి జ్వాలలు
- ఎమ్మెల్యే వద్దే తేల్చుకుంటాం

గురజాల ఆలయ చైర్మన్ ఎంపికకై

గుర్రు.. గుర్రు

విశాలాంధ్ర - నందవరం : నందవరం మండల పరిధిలోని గురుజాల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పదంఅ ఎంపికపై గందరగోళం నెలకొంది. టీడీపీ కోసం కష్టపడ్డ గురజాల గ్రామానికి చెందిన రాజేష్ రెడ్డి, శివారెడ్డిల్లో ఒకరికి చైర్మన్ పదవి ఇస్తానని ఎమ్మెల్యే బీబీ మాట ఇవ్వడం జరిగిందని, అయితే గత నెల రోజులుగా నాగలదిన్నె గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ప్రతాప్ రంగయ్య శెట్టి పేరు తెర పైకి వచ్చింది. గురజాల స్వగ్రామంలోనే ఏళ్లుగా పార్టీ విధానాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్తున్నా, కనీసం చైర్మన్ ఎంపికపై ప్రాథమిక చర్చల్లో భాగంగా మమ్ములను భాగస్వాములు చేయాల్సిన పని లేకుండా పక్కన పెట్టేసారని, వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీకి సేవలు చేసేదెట్లా, ప్రజలకు విశ్వాసంగా ఎలా పని చేయాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత 40 ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీ పక్కదారి అడ్డుపడుతుందని, రంగయ్య శెట్టిని చైర్మన్‌గా నియమిస్తే కొత్త దేవాలయ నిర్మాణానికి ఆర్థికంగా ఆదుకుంటారని కొంతమంది మండల టీడీపీ నాయకులు అంటున్నారని, అయితే దేవాలయ నిర్మాణాల్లో గ్రామం తరపున రూ.లక్ష డిపాజిట్‌కు అడిగితే ఒక్క రూపాయ ఇవ్వని వ్యక్తి గుడి నిర్మాణంలో రూ.లక్షలు ఖర్చు పెడతారా అని గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. రాబోయే ఎంపీటీసీ ఎన్నికల్లో రూ.20 లక్షలు టీడీపీ నాయకులకు ఖర్చు చేస్తానని మాట ఇవ్వడంతోనే రంగయ్యకు చైర్మన్ పదవీ ఇవ్వాలని ఎమ్మెల్యే బివిపై ఒత్తిడి తేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చైర్మన్ పదవి విషయంలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చైర్మన్ పదవీ గురజాల గ్రామస్తులకు కేటాయించకపోతే కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో టీడీపీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వైసీపీ నాయకులు సైతం, ఈ పదవీనే అస్త్రంగా ఉపయోగించి, గెలుపొవటమే శాసించే అవకాశాలు ఉన్నాయని టీడీపీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరి ఇప్పటికైనా కష్టపడిన పార్టీ నాయకులకు చైర్మన్ పదవీ ఇస్తారా, లేక డబ్బున్న వ్యక్తికే చైర్మన్ పదవీ కట్టబెడతారా.. అనేది మరో పది రోజుల్లో తేలిపోనుంది.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 07, ఆగస్టు 2025

రైతులు అవసరం మేరకు యూరియా వినియోగించాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వైద్యాధి కారులను ఆదేశించారు. బుధవారం గోస్పాడు మండల కేంద్రంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రైతు సేవ కేంద్రం, ప్రైవేటు ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఎంత మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు, ఎన్ని డెలివరీ కేసులు నమోదయ్యాయి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా, లేదా.. గడువు తేది ముగిసిన ఔషధాలను ఏం చేస్తున్నారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య చికిత్స కోసం వచ్చిన వారితో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడికి సమీపంలోని రైతు సేవ కేంద్రాన్ని పరిశీలించారు. ఎంతమేరా రైతుల పొలాలు రైతు సేవా కేంద్రంలో నమోదు అయ్యాయి, రైతులందరికి ఈ పంట నమోదు, రైతుల ఈకేవైసీ పూర్తి చేశారా, ఎంత విస్తీర్ణం పూర్తి చేశారు. ఇంకా ఎంత చేయాల్సి ఉంది, యూరియా లభ్యత ఎంత మేర ఉంది, ఇంకా అదనంగా ఎంత మేర యూరియా అవసరం అనే విషయాలను రైతు సేవా కేంద్రం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు పంటలకు సరిపడా యూరియా మాత్రమే వినియోగించేలా అవగాహన కల్పించాలని తద్వారా భూసారం తగ్గకుండా పంటకు సరిపడా దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎంపీడీవో, పీహెచ్సీ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో యూరియా కొరత లేదు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లాలో మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ చొరవతో యూరియా కొరతలేదని నంద్యాల మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు పేర్కొన్నారు. స్థానిక టెక్కె మార్కెట్ యార్డు కార్యాలయంలో గోస్పాడు మండలం సొసైటీ అధ్యక్షులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యేడాది ఖరీఫ్ ప్రారంభంలోనే సకాలంలో వర్షాలు కురవడం, సాగునీటిని సకాలంలో విడుదల చేయడంతో రైతులు మే, జూన్ నెలలో వ్యవసాయపనులు ఆరంభించారని, నంది కొట్కూరు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ ప్రాంతాలలో మొక్కజొన్న, సోయాబీన్, మినుము సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. గత యేడాది కంటే 55వేల హెక్టార్లలో సాగు విస్తీర్ణం పెరిగిందని, వరి పంట కూడా గతం కంటే ఎక్కువసాగు చేసే అవకాశాలున్నాయని అధికారులు అంచనాలు వేశారన్నారు. జిల్లా రైతులకు ఖరీఫ్ సీజనులో 44,778 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించారని, జూలై వరకు 18వేల 293 మెట్రిక్ టన్నులు అవసరం కాగా నేటికి 17,561 మెట్రిక్ టన్నుల యూరియా అధికారులు రైతులకు అందించారన్నారు. జిల్లాలోని రైతులకు సకాలంలో ఆర్ బికె, పిఎసియస్, డిసిఎంఎస్ ప్రయివేటు డీలర్ల ద్వారా యూరియా అందిస్తున్నామన్నారు. రైతులు వాడవలసిన మోతాదు కంటే పంటకు ఎక్కువగా యూరియా వాడటం, యూరియా దొరకదేమోనని ఆందోళనతో ఎక్కువ యూరియా కొనుగోలు చేసి నిల్వలు ఉంచడం వల్ల ఈ యేడాది యూరియా అవసరం పెరిగిందన్నారు. ఈ విషయం దృష్టిలో పెట్టుకుని న్యాయశాఖ మంత్రి ఫరూఖ్ వ్యవసాయశాఖా మంత్రితో మాట్లాడి జిల్లాకు యూరియా కేటాయింపులు పెంచేందుకు కృషి చేశారన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే మాజీ ఎంఎల్ఏ శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తూ రైతులను తప్పు దోవపట్టిస్తున్నారని గుంటుపల్లి ఆరోపిం చారు. ప్రభుత్వంపై, టిడిపి నేతలపై మాజీ ఎంఎల్ఏ బురద చల్లడం తగదని ఆయన హితవు పలికారు. సమావేశంలో గోస్పాడు మండలంలోని సొసైటీ అధ్యక్షులు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

9న శ్రీ సంతాన నాగమ్మ ప్రభ మహోత్సవం

విశాలాంధ్ర-గూడూరు: కొలిచే వారికి కొంగు బంగారమై పిలిచే వారికి పలికే దైవమై గూడూరులో వెలసిన శ్రీ సంతాన నాగమ్మ ప్రభ మహోత్సవం వేడుకలను ఈనెల 9న నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శ్రావణమాస మూడో శుక్ర వారం సంతాన నాగమ్మ ఆలయంలో వేద పండితులు సామూహిక వరలక్ష్మీ వ్రతం చేపడతారని భక్తులు పాల్గొనాలని సూచించారు. శనివారం సాయంత్రం ప్రభోత్సవంపై శ్రీ సంతాన నాగమ్మ విగ్రహాన్ని అందంగా అలంకరించి, పట్టణంలో మేళ తాళాలతో ఊరేగింపు చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మ వారికి అభిషేకం, అర్చనలు, ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి రాత్రి అఖండ భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవి

విశాలాంధ్ర - హొళగుంద: తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమైనవని మండల అంగన్వాడీ సూపర్వైజర్ షీబా రాణి అన్నారు. హొళగుంద అంగన్వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలుపురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మండల అంగన్వాడి సూపర్వైజర్ షీబా రాణి మాట్లాడుతూ పుట్టిన వెంటనేగంటల్లో పిల్లలకు తల్లిపాలు తాగించాలని కోరారు. తల్లి పాలు పిల్లలకు ఎంతో శ్రేష్ట మైనవని, పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు త్రాగించాలని 8న తర్వాత తల్లి పాలుతో పాటు అదనంగా ఆహారం ఇవ్వాలని అన్నారు. ఆదనంగా ఆహారంతో పాటు రెండు సంవత్సరముల వరకు పిల్లలకు తల్లిపాలు త్రాగితే పిల్లలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అందుకోసం గర్భిణీ మహిళలు పిల్లల ఎదుగుదల కోసం తల్లిపాలు ఇస్తే ఎంతో మేలు అవుతుందని అన్నారు. అంగన్వాడీ టీచర్లు పరిమళ, లక్ష్మీ, ఎల్లమ్మ, ఈరమ్మ, మంజుల, రంగమ్మ, ఆయాలు రసూల్ బీ, రేష్మ పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రపాలు మొదటి టీకా లాంటిదని, ప్రతి బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కారమని తెలుపుతూ బుధవారం మండలంలోని సాదాపురం అంగన్వాడీ కేంద్రం-2లో తల్లిపాలు వారోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూపర్ వైజార్లు ప్రసున, అంజనమ్మ, సావిత్రి, పుష్పావతి హాజరై పలు సూచనలు తెలియజేశారు. తల్లిపాలలో ఉన్న పోషకాలు ఏ పాలలో దొరకవని, బిడ్డకు తల్లిపాలు పట్టడంతో తల్లితో పాటు బిడ్డ కూడా ఆరోగ్యంగా, మానసికంగా, దృఢంగా ఉండడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీ ప్రసూతి జరిగిన తక్షణమే బిడ్డకు తల్లిపాలను పట్టించాలని గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాల్సిన అవసరం అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లపై ఉందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని అప్పుడే బిడ్డ ఎదుగుదలకు అన్ని అవయవాలు సహకరిస్తావని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, తల్లులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

విశాలాంధ్ర - గూడూరు: సకల పోషకాలతో ఉన్న తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని సీడీపీవో వరలక్ష్మి దేవమ్మ అన్నారు. తల్లిపాలు వారోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని చనుగొండ్ల గ్రామంలో సీడీపీవో పర్యటించి అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మురుపాలు ఇవ్వడం వలన కామెర్లు, ఇన్ఫెక్షన్ రాకుండా నియంత్రించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కలిగి ఉండాలని సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ జరీనా, రాజమ్మ, పద్మావతి, జమీల పాల్గొన్నారు.

కిసాన్ డ్రోన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని రైతులందరూ కిసాన్ డ్రోన్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్‌దళ్ కోరారు. పెద్ద గోనెహాలు రైతు సేవ కేంద్ర పరిధిలోని ఎండి హళ్లిలో శ్రీ క్రాంతి వీర సంగోలి రాయన్న డ్రోన్ గ్రూప్‌కు బుధవారం కొత్త డ్రోన్‌ను మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దల్, హెబ్బటం ఆర్జీబి బ్యాంకు మేనేజర్ ఏవి చరణ్ కుమార్ రెడ్డి అందించారు. మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ మాట్లాడుతూ డ్రోన్ వ్యవసాయ పంటల రక్షణ కోసం ఉపయోగించుకోవాలని పంటలకు పురుగుమందుల బెడదను నివారించడానికి ఉపయోగిస్తే ఖర్చుతో పాటు సమయం మిగులు తుందని అన్నారు. 80 శాతం రాయితీతో కిసాన్ డ్రోన్ మంజూరు చేశామని మిగిలిన రైతులు కిసాన్ డ్రోన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి, కన్వీనర్ కురువ నాగరాజు, కో కన్వీనర్ కురువ మౌనేష్, సిబ్బంది రాజేశ్వరి రైతులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ పర్యటనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మాదిగ కులస్తుల హక్కుల సాధన కోసం నిరంతర పోరాట యోధుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పర్యటనను జయప్రదం చేయాలని అరుణ్ జ్యోతి నగర్ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మైత్రి కాంత్ రాజ్ పిలుపునిచ్చారు. బుధవారం అరుణ్ జ్యోతి నగర్లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మైత్రి కాంత్ రాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఈనెల 16న కర్నూలులో మందకృష్ణ మాదిగ పర్యటన ఉంటుందని పట్టణ మండల కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున దళిత సంఘాల నాయకులు తరలివచ్చి జయ ప్రదం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయ కులు బండారి గిడ్డయ్య, గుమ్మల బాలస్వామిల ఆధ్వర్యంలో అధ్యక్షులుగా వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్గా బండారి సూరిబాబు అధికార ప్రతినిధిగా ఉల్లిద్ర వెంకటేష్ ప్రధాన కార్యదర్శిగా మైత్రి కాంతా రాజు ప్రచార కార్యదర్శిగా నరసింహులు ఉపాధ్యక్షులుగా మాలపోగు బండారి ప్రకాష్ జగ్గుల నరసన్న సహాయ కార్యదర్శులుగా నాగరాజు ఉల్లిద్ర కుమార్‌తో పాటు పలువురిని కమిటీలో ఎన్నుకున్నారు.

రైతులకు అదనంగా యూరియా మంజూరు చేయండి

విశాలాంధ్ర - హొళగుంద : జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మీకి మండలానికి ఆధారంగా యూరి యా బస్తాలు మంజూరు చేయాలని బుధవారం జిల్లా వైసీపీ ఉపాధ్యా క్షుడు ఎస్కె గిరి వినతి పత్రాన్ని సమర్పించారు. మాట్లా డుతూ హొళగుంద మండలం రైతులకు యూరియా అందలేక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని గ్రామంలో ఒక్క లారీ వస్తుందని అది కొంత మంది రైతులకు సరి పోతుందని మిగిలిన రైతులకు యూరియా అందలేక నిరాశతో ఇండ్లకు వెనదిరిగి పోతున్నారని వాపోయారు. యూరియా కోసం రైతులు రైతు భరోసా కేంద్రం చుట్టూ తిరుగుతున్నా రని, బయట కొనాలంటే అధిక రేట్లు విక్రయి స్తున్నారనిరైతు భరోసా కేంద్రం దగ్గర యూరియా కోసం రైతులు లైన్లో నిలబడి ప్రతిరోజు అందలేక వెనుకపోతున్నారన్నారు. రైతులం దరికీ యూరియా అందేల చూడాలని కోరారు. వ్యవ సాయ అధికారి వరలక్ష్మి వెంటనే యూరియా మంజూరు చేసి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు.

చదరంగం పోటీల్లో ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈ నెల 5న శ్రీ రామకృష్ణ కాలేజీ వారిచే నిర్వహించిన జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు తిరుగులేని ప్రతిభ కనబరిచి బహుమతులు, పతకాలు గెలుచుకున్నారు. పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు చదువులోనే కాక ఆటల్లోను ప్రతిభ చూపిస్తున్నారని అందుకు వారిని అభినందించారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పాములపాడు : సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమ్స్‌పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సిఐ సురేష్ కుమార్‌రెడ్డి, ఎస్సై సురేష్ బాబు తెలిపారు. శాంతిభద్రతలు, చట్టాలపై ఎర్రగూడూరు గ్రామస్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఎఐ సురేష్ బాబు అధ్యక్షతన బుధవారం రాత్రి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ సురేష్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజలు స్త్రీలపై నేరాలు హండ్రెడ్ 112, 1930, ఆన్లైన్ గేమ్స్, ఆన్‌లైన్ లోన్స్, సైబర్ నేరాలు శాంతి భద్రతలు రెండు భద్రతలు ఆస్తి తగాదాలు, సీసీ కెమెరాలు గురించి గురించి ప్రజలకు వివరించారు. ప్రజలు వీటిపై అవగాహన కలిగి ఉండాలని ఆన్‌లైన్ సైబర్ మోసాలు జరిగితే వెంటనే పోలీసులను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వాదించిన మాజీ సీఎం

విశాలాంధ్ర - డోన్: నూతన వదువరులను మాజీ సీఎం ఆశీర్వదించారు. డోన్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి, అనన్యలకు గత నాలుగు రోజుల కృతం హైదరాబాద్‌లో పెళ్ళి జరిగింది. డోన్ దత్తాత్రేయ స్వామి గుడి దగ్గర బుగ్గన తనయుడి రెసెప్షన్ ఏర్పాటు చేశారు. దీంతో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా కంబాలపాడు రోడ్డులో దిగి కన్వాయ్ ద్వారా పెళ్ళి మండపానికి చేరుకున్నారు. అనంతరం వదువరులను ఆశీర్వధించారు. ఆయన వెంట మాజీ ఎమ్మె ల్యేలు ఎస్వి మోహన్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి తదితరులు ఉన్నారు.

భారీగా తరలివచ్చిన వైసీపీ కార్యకర్తలు : బుగ్గన అర్జున్ రెడ్డి రెసెప్షన్‌కు డోన్ నియోజకవర్గంతో పాటు జిల్లా లోని ప్రముఖులు, వైసీపీ నేతలు వేలాది మంది తరలివచ్చారు. దీంతో డోన్ పట్టణంతో పాటు రెసెప్షన్ ఏరియా అంత జనాలతో కిటకిటలాడింది. వధూవరులను పట్టణం ప్రముఖులు ఆశీర్వదించారు.

బీమా పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కోడుమూరు : స్టేట్ బ్యాంక్ ఖాతాదారులందరూ ప్రతి ఒక్కరూ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోడుమూరు బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ కోరారు. బుధవారం పట్టణంలోని స్థానిక స్టేట్ బ్యాంక్ బ్రాంచీలో వేముగోడు గ్రామానికి చెందిన మృతురాలు మాల ఓబులమ్మ భర్త చింతలయ్యకు (నామిని) బ్రాంచ్ మేనేజర్ చేతులమీదుగా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం సొమ్ము చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ గత నెలలో వేముగోడుకు చెందిన మాల ఓబులమ్మ బ్రెయిన్ స్ట్రోక్ గురై మృతి చెందినట్లు చెప్పారు. మాల ఓబులమ్మ ఖాతాదారుల సేవా కేంద్రంలో అకౌంట్ ఓపెన్ చేసిన సమయంలో పిఎంఎంజెబివై పాలసీ కింద బీమా పథకం పాలసీ కూడా చేసిందన్నారు. సహజ మరణ బీమా పథకం వర్తించడంతో రూ.2లక్షల పరిహారాన్ని భర్త చింతలయ్యకు అందజేసినట్లు తెలిపారు. బ్యాంకులోని ఖాతాదారులందరూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి బీమా పథకాలను ఉపయోగించుకో వాలని సూచించారు. బ్యాంకులో ఖాతా ఉన్న ఖాతాదారులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ బీమా పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తుందన్నారు. తక్కువ ఆదాయ వర్గాల వారికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. బ్యాంకులో ఖాతా ఉన్నవారు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద రూ.436లు చెల్లిస్తే, ఏడాది పాటు భీమా పాలసీ వర్తిస్తుందన్నారు. ఒకవేళ పాలసీ దారులు మరణిస్తే, నామినీకి రూ. 2లక్షలు పరిహారం అందజేస్తామన్నారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ఒక టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ మాత్రమేనని,ఇందులో మెచ్యూరిటీ ప్రయోజనాలు ఉండవని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అకౌంటెంట్ రవీంద్రనాయక్, సిఎస్ పి.వీరప్రసాద్, ఎస్‌హెచ్‌జి బుక్ కీపర్ రవి తదితరులు పాల్గొన్నారు.

కళాశాల మైదానంలో నెట్‌వర్క్ టవర్‌ను తొలగించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన టవర్లు తక్షణమే తొలగించాలని విద్యార్థి సంఘం నాయకులు కోరారు. బుధవారం ప్రిన్సిపాల్ కార్యాలయం ముందు డీఎస్ఎఫ్, పీడీఎస్ఓ ఆర్పిఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. పీడీఎస్ఓ రాష్ట్ర నాయకుడు తిరుమలేష్, డీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్, ఆర్పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల మైదానంలో టవర్ ఉండడంతో విద్యార్థులకు విద్య పట్ల వాతావరణం అప్రతిష్ట పాలవుతుందని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మేనేజ్మెంట్ సంబంధిత ఘటనపై ప్రత్యేక చెరువు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో షకీల్, వినీల్, రాజ్ కుమార్, నవీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాలలో యూరియా నిల్వలు

విశాలాంధ్ర - సి.బెళగల్ : అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు, యూరియా నిలువలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తకోట రైతు సేవ కేంద్రం నందు మండల వ్యవసాధికారి మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ కుమార్ మాట్లాడుతూ రైతులు తప్పకుండా ఖరీఫ్లో సాగు చేసిన పంటలను ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా రైతులకు తెలిపారు. అన్ని రైతు సేవ కేంద్రాల యందు ఎరువులు, యూరియా అందుబాటులో ఉందని రైతులకు తెలియజేశారు ముఖ్యంగా క్రాప్ ఇన్సూరెన్స్ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ఈనెల చివరి వరకు ఉందని తెలిపారు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. నవధాన్యాల సాగు గురించి మాట్లాడుతూ నవధాన్యాల సాగు చేయడం వలన కలిగే ప్రయోజనాల గురించి రైతులకు తెలియజేశారు. పెరటి తోటల పెంపకం గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవిసాగర్, ప్రవీణ్, వెంకటేష్ నాయకులు హరి, చిన్న నాగన్న, గంగన్న, శీను తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన నేతలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : డోన్‌లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ను మాజీ ఎమ్మెల్యేలు గంగుల బ్రిజేంద్రారెడ్డి, ఎస్‌వీ మోహన్ రెడ్డి తో పాటు వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

టీబీ వ్యాధి ప్రబలకుండా జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర -హొళగుంద: ప్రజలు టీబీ వ్యాధి ప్రభలకుండా జాగ్రత్త వహించాలని మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బిందు మాధవి కోరారు. మార్లమడకిలో బుధవారం టీబి ముక్త భారత్ అవగాహన కార్యక్రమం జరిగింది. టీబీ వ్యాధి సోకిన వారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తే ఉచిత వైద్య చికిత్సతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. టీబి వ్యాధి సోకినవారు నిర్లక్ష్యం ఊహించకుండా ఆస్పత్రులకు రావాలని విజ్ఞప్తి చేశారు. టీబీ అంటువ్యాధిని అందువల్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఇతరులకు సోకదని అన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓలు చంద్రశేఖర్, అబ్దుల్ కరీం, సిబ్బంది గోపాల్, జీవిత తదితరులు పాల్గొన్నారు.

లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై రివ్యూ మీటింగ్

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్: జి.కబర్ధి, చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారి సూచనల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు కర్నూలు కోర్టు కాంపౌండ్‌లో గల న్యాయ సేవా సదన్ నందు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు, పరిష్కారం తదితర అంశాలను వివరించారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎ.సులోచన పాల్గొన్నారు.

మైపర్‌లో క్యాంపస్ డ్రైవ్..

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: నగరంలోని ఎ.క్యాంప్ నందున్న మైపర్ ఫార్మసీ కళాశాల యందు ఈరోజు పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఇండియన్ ఇమ్యూనోలాజికల్ లిమిటెడ్ కంపెనీ వారు విద్యాంస్థలను రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా సెలక్షన్ చేశారు. ఇండియన్ ఇమ్యూనో లాజికల్ లిమిటెడ్ వారు కంపెనీ నియమ నిబంధనలు, కంపెనీ వారి ఎంప్లాయిస్‌కి ఇచ్చే బెనిఫిట్స్ తెలిపారు. 30 మందికి ఆఫర్ లెటర్ అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆది మూలపు సతీష్ గారు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే మహాలక్ష్మి,కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ డాక్టర్ రాజ్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ కాకర్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

కనుల పండుగగా ధ్వజస్తంభ ప్రతిష్ట ఉత్సవం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : స్వామివారి భక్తుల మధ్యలో కనుల పండుగగా ధ్వజస్తంభ, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం మండల పరిధిలోని బాపనదొడ్డి గ్రామంలో ఉత్సాహ కమిటీ, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగలుగా మాజీ జెడ్పిటిసి కేఈ జయన్న, మాజీ ఎంపీపీ కేఈ జయమ్మ హాజరై స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సీతారాముల లక్ష్మణ్, ఆంజనేయ స్వామి, సుంకులమ్మ పరమేశ్వర ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులు కక్షాగ్ని జ్వాల, కుష్మాండ చేతన, బలిమహా పూర్ణహుతి, ప్రాణ ప్రతిష్ట మంగళహారతులు చేసి బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని గోవిందనామ స్వరాలు, జైశ్రీరామ్ అంటూ చప్పట్లతో భక్తి చాటుకున్నారు. మహోత్సవానికి పుట్టింటి ఆడబిడ్డలతో ,బంధుమిత్రులతో భక్తులతో గ్రామం తోరణాలంకరణలతో సందడిగా మారింది. మూడు రోజులపాటు జరిగిన ఈ మహోత్సవానికి క్రిష్ణగిరి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా వాసవి మాత విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - వెలుగోడు: మండల కేంద్రంలో శ్రీ వాసవి మాత ఆలయం పునర్ ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. పెనుగొండ క్షేత్ర పీఠాధిపతులు పరమ పూజ శ్రీప్రజ్ఞ సరస్వతి స్వామి ఆధ్వర్యంలో వెలుగోడు గ్రామంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం జీర్ణోద్దారణ పనులు చేపట్టారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రోచ్చారణల మధ్య యంత్ర ప్రతిష్ట, ధ్వజస్తంభ కలశ ప్రతిష్టాపన, మూర్తి ప్రతిష్ట ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌కి ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద పండితుల ఆశీర్వచనాలతో సత్కరించారు. 1979లో విగ్రహ దాత నాగేళ్ల సుబ్బరాయుడు జైపూర్ నుంచి విగ్రహం తెప్పించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుల సురేష్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగేంద్ర, ఆర్యవైశ్య ప్రముఖులు ఇల్లూరు లక్ష్మయ్య, రాజగోపాల్, శ్యాంసుందర్ లాల్, నాగ మహేష్, శ్యాంసుందర్ గుప్తా భవనాశి మహేష్ , నేరవాటి రవి నంద్యాల మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.